క్లుప్తంగా

కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే



అలంపూర్: హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే విజయుడు ఆదివారం మర్యాపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసి పలు విషయాలు చర్చించినట్లు తెలిపారు. వీరితో పాటు నాయకులు చల్లా ఆగస్త్యారెడ్డి, రఘురెడ్డి, తదితరులు ఉన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

అయిజ: నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు చేపట్టిన మరమ్మతులో భాగంగా సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టీఎస్ఎస్ పీడీసీఎల్ ఏడీఈ గోవిందు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో విద్యుత్ లైన్‌ను సరిచేసేందుకు అయిజ టౌన్ 2లోని 11 కేవీ ఫీడర్‌కు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో, భరత్ నగర్, కొత్త బస్టాండ్, దేవనగర్, టీచర్స్ కాలనీ, గాజులపేట, తెలంగాణ చౌరస్తా, వెంకటరమణ కాలనీ, ఎస్సీ కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. మండలంలోని వెంకటాపురం 33 కేవీ ఫీడర్ తీగలకు తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు. వెంకటాపురం, పర్దీపురం, కిష్టాపురం, కుర్వపల్లి, యాపదిన్నె, గుడిదొడ్డి, నారోజీ క్యాంప్ గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు తెలిపారు. వడ్డేపల్లి మండలంలోని 33/11 కేవీ మాందొడ్డి సబ్‌స్టేషన్‌కు సంబంధించి మాన్‌దొడ్డి, పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, ననసూరు గ్రామాలకు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

గద్వాల అర్బన్: నిరంతరాయ విద్యుత్ సరాఫరా చేయడంలో భాగంగా గద్వాలలోని విద్యుత్ ఉప కేంద్రంలో అత్యవసర మరమ్మతుల నిమిత్తం సోమవారం విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏడీఈ రమేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5:30 గంటల నుంచి 7:30గంటల వరకు గద్వాలలోని ఓల్డ్ 33 కేవీ, మల్దకల్‌లోని బిజ్వారం, మార్లబీడు ఫీడర్లను విద్యుత్ సరాఫరాను నిలివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

17 నుంచి చౌడేశ్వరిదేవి జ్యోతి మహోత్సవాలు



గద్వాలన్యూటౌన్: గద్వాల మండలంలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో ఈనెల 17వ తేదీ నుంచి జ్యోతి మహోత్సవాలు నిర్వహించనున్నారు. తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 17న ఉదయం 11 గంటలకు సాధారణ అభిషేకం, కుంకుమార్చన, మధ్యాహ్నం 2గంటలకు గంగపూజ, పుష్పాలంకరణ, అర్ధరాత్రి దాటిన తర్వాత 2గంటలకు అమ్మవారికి జ్యోతుల వెలిగింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 18న ఉదయం 7గంటలకు జ్యోతులు ఆలయానికి చేరడం, మంగళహారతి, సాయంత్రం 5గంటలకు నందికోళ్ల సేవ తదితర పూజ కార్యక్రమాలు ఉంటాయని సభ్యులు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

ఆర్థిక సాయం అందజేత

గద్వాల క్రైం: మండలంలోని ఈడిగోనిపల్లి గ్రామానికి చెందిన రాముడు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఆదివారం ఉదయం ఈ విషయం తెలుసుకున్న పాఠశాల స్నేహితులు వెంకట్రాములు, కృష్ణయ్య, శంకర్, రవి, అంజి, సుధాకర్, వెంకటేష్, రాములు రూ.40 వేల ఆర్థిక సా యం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

సమ్మేళనానికి తరలిన కుర్నీ నాయకులు

అయిజ: తెలంగాణ కుర్నీ (నేసె) వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి అయిజ మండలానికి చెందిన కుర్ని సంఘం నాయకులు అధిక సంఖ్యలో హైదరాబాద్‌కు బయలుదేరారు. మండలంలోని వివిధ గ్రామాల కుర్నీ సంఘం నాయకులు మండల కేంద్రం చేరుకొని సమావేశం నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి వివిధ వాహనాల్లో హైదరాబాద్‌కు బయలుదేరారు. కార్యక్రమంలో గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహేష్, వీరన్న, వెంకటేశ్వర్ రావు, ఆంజనేయులు, వెంకటేష్, రవి, అంబదాస్, వీరేష్, మహేష్ పాల్గొన్నారు.





కారుపాకులలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయుడు



ఇర్కిచేడులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి



చిన్న ఆముదాలపాడులో కేక్ కట్‌చేస్తున్న నాయకులు, యువకులు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

- ఊరూరా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలతో అలంకరణ
- చిన్న ఆముదాలపాడులో రక్తదాన శిబిరం
- పుర వీధులగుండా అంబేద్కర్ చిత్రపటాలతో ఊరేగింపు..
- నివాళులర్పించిన జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు

మల్దకల్: అంబేద్కర్ ఆశయాలను కొనసాగించి ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని జెడ్పీచైర్‌పర్సన్ సరిత పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కుర్తిరావల్‌చెర్వు, మల్దకల్ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. బిజ్వారం, అమరవాయి, నాగర్‌దొడ్డి, తాటికుంట, ఎల్కూరులో ఎంపీపీ రాజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన ఆశయాలతో ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు ఇర్కిచేడులో ఎమ్మెల్యే హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి దేశంలోనే ఉన్నత విద్యను అభ్యసించిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో గడ్డం కృష్ణారెడ్డి, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎర్రవల్లిచౌరస్తా: అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేసిన అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఎర్రవల్లి మండలంలోని కారుపాకులలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కుటుంబాల్లో వెలుతురు నింపేందుకు అంబేద్కర్ కృషిచేశారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

ఉమ్మడి ఇటిక్యాల మండలం, ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కొండేరులో మాజీ ఎంపీ మందా జగన్నాథం, సాతర్లలో బీఎస్పీ నాయకుడు కేశవరావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నరేందర్, ఎర్రవల్లి సరస్వతి పాఠశాలలో కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి, వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఉండవెల్లి: పుల్లూరులో ఎమ్మెల్యే విజేయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో ఎంపీపీ బీసమ్మ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్న ఆముదాలపాడులో వైస్ ఎంపీపీ దేవన్న యువత రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు 21 మంది రెడ్ క్రాస్ సొసైటీకి రక్తదానం చేసినట్లు తెలిపారు. తక్కశిలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఊరేగించారు.

గట్టు: అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని ఎంపీపీ విజయ్‌కుమార్ కోరారు. మండలంలోని గట్టు, మాచర్ల, బల్గెర, చాగదోణ, పెంచికలపాడు గ్రా మాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. మాచర్లలో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిమ్మన్న పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

అలంపూర్ రూరల్: అలంపూర్ పట్టణంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు యూటీఎఫ్, చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ కాలనీ నుంచి అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. ఎంపీడీఓ కార్యాలయం దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు హిమకుమార్, నాగన్న, పాండ్, ప్రవీణ్, ఎస్.రాజన్న, రజిని బాబు, రమేష్‌బాబు, వెంకట్రామయ్య శెట్టి, జితేందర్‌గౌడ్, రంగముణి, టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డీ రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో రాముడు, జి.నాగరాజు, నాగరాజు, చిన్న మద్దిలేటిస్వామి, వెంకటేశ్వర్లు, త్యాగరాజు పాల్గొన్నారు.

శాంతినగర్: అంబేద్కర్ జయంతి వేడుకలను వడ్డేపల్లి పురపాలిక పరిధిలోని శాంతినగర్‌తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నీలం జెండాలు పట్టుకుని జై భీం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంస్కరణలకు ఆధ్యుడు అంబేద్కర్

మానవపాడు: నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆధ్యుడని బీఆర్ఎస్ నాయకులు గొల్ల వెంకట్రాములు, మురళీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం, ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభాకర్, జగ్గుల శివ, అబ్రహం, గణేష్, నాగేంద్రబాబు, రఘు పాల్గొన్నారు.

అయిజ: మండల కేంద్రంలో, గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వివిధ సంఘాల, పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా 2023–24లో ఉత్తమ ఫలితాలు సాధించిన 10వ తరగతి విద్యార్థులకు ప్రజా సంఘాల నాయకులు బహుమతులు ప్రదానం చేశా రు.

ఊరూరా సంబరాలు

ధరూరు: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాలు మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని ర్యాలంపాడు, నెట్టెంపాడు, చింతరేవుల, మార్లబీడు, దోర్నాల, అల్వలపాడు గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఎంఆర్‌పీఎస్, స్వేరోస్ నాయకులు జయంతి నిర్వహించారు. ధరూరులోని మాలవీధిలో కాంగ్రెస్ నాయకులు కుర్వ శ్రీనివాసులు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఎంపీపీ నజీమున్నీసా బేగ, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు చిన్నపాడు ఆంజనేయులు కొనియాడారు.



చాగదోణలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, నాయకులు



యూటీఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు



శాంతినగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు



ధరూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న స్వేరోస్, నాయకులు



అయిజలో అంబేద్కర్ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు



చెన్నిపాడులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



అలంపూర్ చౌరస్తాలో స్టాల్స్ ప్రదర్శన వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

అలంపూర్: ప్రజలు అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జి కురుమూర్తి అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని ఫైర్ స్టేషన్‌లో అగ్ని మాపక వారోత్సవాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జి ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది 1944లో విక్టోరియాలో జరిగిన నౌక ప్రమాదంలో మృతి చెందిన ఫైర్ పోలీసులకు నివాళ్లు అర్పించారు.వారోత్సవాల మొదటి రోజు అగ్ని ప్రమాదాల నివారణలో వినియోగించే సామగ్రితో స్టాల్ నిర్వహించారు. స్టాల్స్ సందర్శనకు విచ్చేసిన ప్రజలకు వాటి వినియోగం గురించి వివరించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది జైపాల్ రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, తులసీరాం తదితరులు ఉన్నారు.

జార్జిరెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలి



జార్జిరెడ్డికి నివాళులర్పిస్తున్న నాయకులు

గద్వాల అర్బన్: ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం, మతోన్మాదుల ఆరాచక విధానాలకు వ్యతిరేకంగా జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు ఉద్యమించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హరీష్ పిలుపునిచ్చారు. ఆదివారం జార్జిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకోని జిల్లా కేంద్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటడమే జార్జిరెడ్డికి ఘనమైన నివాళి అని అన్నారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డివిజన్ నాయకులు జమ్మిచేడు కార్తీక్ ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయంలో జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు లక్ష్మీనారాయణ, కృష్ణ, శివకుమార్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్‌కు యూత్ కాంగ్రెస్ నాయకులు



ఎర్రవల్లి నుంచి నాగర్‌కర్నూల్ తరలుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

ఎర్రవల్లిచౌరస్తా: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సభకు వివిధ మండలాలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జోగుల రవి ఆధ్వర్యంలో ఆయా మండలాలకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో వాహనాల ద్వారా తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్‌కుమార్, కృష్ణ, శ్రీనివాసులు, ఉమర్, చంద్రుడు, తిమ్మరాజు ఉన్నారు.

వాహనాల తనిఖీ

కేటీదొడ్డి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని నందిన్నె చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసి తనిఖీ చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్‌గౌడు ఎన్నికల అధికారులు వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాల్లో పెద్ద ఎత్తున నగదు మద్యం, సారా తరలిస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన రశీదులను చూపించాల్సి ఉంటుందని తెలిపారు. తనిఖీల్లో ఎస్ఎస్‌టీం లక్ష్మణ్ ఉన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

అయిజ: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని, మూడోసారి నరేంద్ర మోదీని ప్రధాన మంత్రిగా ఎన్నుకొని దేశాభివృద్ధికి పాటుపడుదామని నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో పట్టణ అధ్యక్షుడు నరసింహయ్య శెట్టి సభ అధ్యక్షతన మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎంపీతో పాటు నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీ రాములు మాట్లాడారు. పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్, రంజిత్ పటేల్, కేకే రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జలగరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్‌లో ప్రచారం

అలంపూర్ రూరల్: అలంపూర్ పట్టణంలోని సంతోష్‌నగర్, చేనేతకాలనీలో ఆదివారం బీ జేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రాంచంద్రరెడ్డితో కలిసి ప్రచా రం నిర్వహించారు. చేనేత కాలనీలో చేనేత కార్మికుడు శ్రీనివాసులు ఇంట్లో ఆయన వేస్తు న్న మగ్గం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జగదీష్, నాగ మద్దిలేటి, నాగ మల్లయ్య, ఈశ్వరయ్య, నరేష్, వినిత్, శరత్ ఉన్నారు.



శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబు



ధరూరులో ముస్తాబైన ఆంజనేయ స్వామి ఆలయం



ఉండవెల్లిలో హోమంలో పాల్గొన్న దంపతులు

ధరూరు: శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబు అవుతున్నాయి. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మార్లబీడు, రేవులపల్లి, మాల్‌దొడ్డి, బూరెడ్డిపల్లి గ్రామాల్లో ఆలయాలకు రంగులు వేసి ముస్తాబు చేస్తున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఈ నెల 17న జరిగే సీతారాముల వారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కేశవాచార్యులు తెలిపారు. ఉదయం 11.45ని నుంచి 12.45 గంటల వరకు కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తామని, ఈ విషయాన్ని భక్తులు గమనించి సకాలంలో ఆలయం వద్దకు చేరుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం ఒంటి గంట నుంచి 2గంటల వరకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని అచ్చకులు కిష్టాచార్యులు తెలిపారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా ఆదివారం కలకూర్తి హోమం, తత్వన్యాస హోమం, కలశస్థాపన, కలశాభిషేకాలు అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం స్వామివారి కల్యాణ ఘట్టానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో అర్చకులు, ఆల య ధర్మకర్త దామోదర్ రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి దంపతులు, వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ : కేసు నమోదు

మానవపాడు: ఆలయంలో పట్టపగలే శనివారం చోరీ జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రకాంత్ తెలిపారు. మానవపాడు మండలంలోని అమరవాయిలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న శివాలయం, ఆంజనేయస్వామి, సీతారామస్వామి ఆలయాలున్నాయి. రోజువారిగా శనివారం ఆలయాలకు తలుపులకు తాళాలు వేసి వెళ్లారు. సాయంత్రం ఆలయాల తలుపులు తెరుద్దామని వెళ్లేలోపు తాళాలు పగులగొట్టి ఉన్నాయి. వెండి కడెం చోరీకి గురైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విహారయాత్రకు బయలుదేరిన విద్యార్థులు



విహారయాత్రకు విద్యార్థులతో వెళ్తున్న ఉపాధ్యాయులు

కేటీదొడ్డి: పాఠశాలలు రూపురేఖలు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంశ్రీ పథకం ఉపయోగపడుతుందని హెచ్‌ఎం రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని నందిన్నె జిల్లా పరిషత్ పాఠశాల ఎడ్యుకేషనల్ టూర్‌లో భాగంగా స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు విహార యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధికి పీఎంశ్రీ అనే పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్స్, లైబ్రరీల ఏర్పాటుకు ఫిజికల్ ఫిట్‌నెస్ వంటి అదనపు సదుపాయాలు కల్పించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్, లక్ష్మన్‌గౌడు, జయరాజ్, వెంకట్రాములు, నర్సింహులు, అమరేష్‌బాబు, జాన్, రాధిక, రేణుక ఉన్నారు.